



మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 2 | మార్చి | 2023 | పేజీలు : 7

# రాష్ట్రాన్ని బీఆర్ఎస్, దేశాన్ని బీజేపీ దోచుకుతింటున్నాయి



హుజురాబాద్, మార్చి 1 (మనం న్యూస్): బిజెపి, బిఆర్ఎస్‌లు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నాయని, దేశాన్ని బిజెపి, రాష్ట్రాన్ని బిఆర్ఎస్ దోచుకుతింటున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడి ఆరోపించారు. పార్టీ నష్టపోయినప్పటికీ ఆరవై ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చే నిర్ణయాన్ని సోనియా గాంధీ ధైర్యంగా తీసుకున్నారని, కానీ నేటి కెసిఆర్ పాలనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నీరుగారిపోయాయన్నారు. 24 గంటల పాటు విద్యుత్‌నందిస్తున్నట్లు ప్రకటిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, కనీసం పంటలకు సరిపడా విద్యుత్ సరఫరా చేయలేని దుస్థితిలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర బుధవారం సాయంత్రం హుజురాబాద్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. రెండు ప్రభుత్వాలు ప్రజలను నిలువు దోపిడి చేస్తూ, కార్పొరేట్ కంపెనీలు, ఇసుక మాఫియాలకు సొమ్ము దోచిపెట్టడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క అభివృద్ధి పనులకు కృషి చేయని బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులు పనికిరాని ప్రకటనలిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారం వేసేలా నిత్యావసర వస్తువుల ధరలను మిగతా 2లో..

- బీజేపీ, బీఆర్ఎస్‌లు దోపిడీ దొంగల్లా వ్యవహరిస్తున్నాయి
- మోదీ 70లక్షల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండేవా..?
- కెసిఆర్ అవినీతిపై విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు..?
- నియోజకవర్గంలో ఇసుక మాఫియాపై ఈటల నోరెందుకు మెదపడం లేదు..?
- అరవై ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చింది సోనియానే
- టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి



# ప్రభుత్వ శాఖలు అన్ని సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష

ధర్మపురి,మార్చి 01 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి తలామాణికమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మాన్ భాష బుధవారం రోజున దర్శించుకున్నారు. అనంతరం బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలపై భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం రోజున అన్ని ప్రభుత్వ శాఖలను సమావేశం ఏర్పాటు చేశారు. మార్చి 3న ప్రారంభం కానున్న ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల వేడుకలకు సమయం దగ్గర పడుతుండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలను తావు లేకుండా చూడాలని తెలిపారు. దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్,జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ మంద మకరంద రెవెన్యూ డివిజన్ అధికారి వినోద్‌కుమార్, రెనవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ధర్మకర్తలు, ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు,దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.





# పేదల కడుపు కొట్టి పెద్దలకు పంచడమే బిజెపి నైజం

## చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్



చొప్పదండి, మార్చి 1 (మనం న్యూస్)ః దేశంలోని పేద ప్రజల కడుపుకొట్టి కార్పొరేట్ సంస్థల పెద్దలకు పంచడమే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ నైజమని కరీంనగర్ జిల్లా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఒక ప్రకటనలో విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలను నిత్యం పెంచుతూ సామాన్యులను కోలుకోలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో నాలుగు వందల రూపాయలున్న గ్యాస్ సిలిండర్ ధరలను నేటికి 1,155 రూపాయలకు పెంచడం సామాన్యుల పాలిట ఆ పార్టీ ప్రభుత్వం ఏ రీతిన వ్యవహరిస్తుందో తెలుస్తుందని పేర్కొన్నారు. నిరాటంకంగా సిలిండర్ ధరలను పెంచడానికి కారణమేంటో మోడీ ప్రభుత్వం ప్రజలకు వివరించాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదాని, అంబానీలకు ప్రజల డబ్బును కట్టబెట్టేందుకే గ్యాస్‌తో పాటు ఇతర వస్తువుల ధరలను పెంచుతున్నారని ఆరోపించారు. పెరిగిన గ్యాస్ సిలిండర్ల విషయంలో కేంద్ర మంత్రులు స్మృతి ఇరానీ, నిర్మలా సీతారామన్‌లు తక్షణమే స్పందించాలని, గ్యాస్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.

# విజ్ఞానంతో పాటు ఆరోగ్యం ఆహ్లాదం ఎంతో ముఖ్యం



సుల్తానాబాద్, మార్చి 01 మనం న్యూస్ ః విద్యార్థులకు పాఠశాల స్థాయిలో విజ్ఞానంతో పాటు ఆరోగ్యం,ఆహ్లాదం ఎంతో ముఖ్యమని స్థానిక సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ హై స్కూల్ లో నిర్వహించిన ఫ్లవర్స్‌డే - ఫుడ్ ఫెస్టివల్ - ఎడ్యుఫేర్ కార్యక్రమాన్ని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్‌రెడ్డి నిర్వహించారు. ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులచే వివిధ రకాలైన అరోగ్యాన్నిచ్చే ఆహార పదార్థాల ప్రదర్శన జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతిరోజు ఏఏ ఆహార పదార్థాలు తినాలి. ఏవేవి తినకూడదు. ఏఏ పదార్థాలు వల్ల ఏఏ ప్రయోజనాలు కలుగుతాయో విద్యార్థులు ఎంతో చక్కగా వివరించారు.ఎడ్యుఫెయిర్ నువ్వు భాగంగా నేటి కాలంలో విజ్ఞాన శాస్త్రంతో పాటు వివిధ శాస్త్రాలు అంశాల యొక్క ప్రాధాన్యతను వాటిపై అవగాహనలను పెంచే అంశాలపై విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. మాక్ పోలీస్ స్టేషన్,మాక్ కోర్టు,రక్త నమోనాల సేకరణ,పరీక్షల లాబరేటరీ,మానవ దేహంలోని వివిధ అవయవాలు,అవి పనిచేసే తీరు, మన పండుగలు,మన గ్రామీణ క్రీడలు మొదలైన ఎన్నో అంశాలను వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.నరేంద ర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను అభినిందించారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, విషయావగాహన, మానసిక ఆనందం పెంపొంది విద్యార్థులు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# కెటిఆర్ దిష్టిబొమ్మ దహనం

గంభీరావుపేట, మార్చి1 (మనం న్యూస్)ః ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మంత్రి కెటిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతున్న పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా బిఆర్ఎస్ గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ కుటుంబం తప్ప ఏ పేద, మధ్యతరగతి కుటుంబాలకు లాభం జరగలేదన్నారు. కుటుంబ పాలన సాగిస్తూ మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి హాత్ సే హాత్ జోడో కార్యక్రమం చేపడుతున్న రేవంత్ రెడ్డి పై కక్షపూరితంగా దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందన్న సంకేతాల కారణంగా దాడులకు పాల్పడుతున్నట్లు మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తి లేదని రానున్న కాలంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు



పాపగారి రాజు, గంగిస్వామి, భాస్కర్, ఎడబోయిన ప్రభాకర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని బిఆర్ఎస్, దేశాన్ని బిజెపి

# దోచుకుతింటున్నాయి



మొదటి పేజీ తరువాయి..

నిరాటంకంగా పెంచడం తప్ప ప్రజా సంక్షేమం కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. మోదీ ప్రకటించినట్లుగా 70 లక్షల ఉద్యోగాలిచ్చి ఉంటే, నిరుద్యోగులెందుకు ఆత్మహత్యలు చేసుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల కోసం 21 కోట్ల దరఖాస్తులు వస్తే ఏడు లక్షల 164 ఉద్యోగాలు ఇచ్చామని పార్లమెంటులో నిస్సిగ్గుగా చెప్పారని విమర్శించారు. అమిత్ షాను కలిసిన హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలంగాణ సమస్యలను ఎందుకు ప్రస్తావించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సొంత నియోజకవర్గంలో ఇసుక మాఫియా దోపిడీ కొనసాగుతుంటే, ఎందుకు నోరు మెదపడం లేదని, వారి దోపిడీలో ఈటలకు వాటా అందుతుందా..? అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని, జైలు సిద్ధంగా ఉంచామని ప్రకటించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సంజయ్, ఇప్పుడు మౌనంగా ఉండడంలో ఆంతర్యమేమిటన్నారు. కెసిఆర్ చేస్తున్న అవినీతి కార్యకలాపాలపై విచారణ జరిపించి, ఎప్పటిలోగా కెసిఆర్, కెటిఆర్‌లను జైల్‌లో పెడుతారో బిజెపి నేతలు ప్రకటించాలని ఆయన సవాల్ విసిరారు. గ్రానైట్ విషయంలో గతంలో గగ్గోలు పెట్టిన బండి సంజయ్, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంటున్నారన్నారు. బిజెపి, బిజెపి నాయకులు ఒక తాను ముక్కలేనని, కలిసి దోపిడీ చేయడమే వారు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రాంతంలో సబ్బండ వర్గాలు బాగుపడాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని, ఈ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌కు అవకాశమిచ్చి బల్మూరు వెంకట్‌ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పారమిత విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి01( మనం న్యూస్): ఇటీవల రాజస్థాన్ లో జరుగిన 18 వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపుకు 12 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులు అర్హత సాధించారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కమలాకర్ తెలిపారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులోభాగంగా పిబ్రవరి మాసంలోకరీంనగర్ జిల్లా నుండి 36 మంది విధ్యార్థులలో పారమిత పాఠశాల నుండి 12 మంది విధ్యార్థులు మరియు గైడ్ కెప్టెన్ రజిత ఆద్వర్యంలో రాజస్థాన్ లో జరుగిన క్యాంపుకు ఎంపికయ్యారనిఆనంద్ కమలాకర్ తెలిపారు. వారంరోజులపాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బి. పి. ఎక్సర్సయిజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, డ్రాయింగ్, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు. ఇట్టి పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విధ్యార్థిని విధ్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాలఅధినేత డా ఇ. ప్రసాదరావు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి ఆభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రశాంత్, కవిత, తిరుపతి రావు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ శ్రీను నాయక్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులను అభినందించారు.

# గోవా ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న ఎగ్గేటి శ్రీనివాస్, ఎగ్గేటి శ్రీధర్



జమ్మికుంటరూరల్, మార్చి 01(మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ఎగ్గేటి శ్రీనివాస్, ఎగ్గేటి శ్రీధర్ గోవా ఇంటర్నేషనల్ అవార్డు 2023 అందుకున్నారు . వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచి విజయాలు సాధిస్తున్న వారి ఎందరినో వారి సేవలను గుర్తించి కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవాలో నిర్వహించిన మహోత్సవాల వేడుకలో గోవా ప్రముఖులు కన్నతల్లి ఫౌండేషన్ చైర్మన్ రాజన్ బాబు చేతుల మీదుగా గోవా ఇంటర్నేషనల్ అవార్డు 2023 ఎగ్గటి శ్రీనివాస్ ఎగ్గేటి శ్రీధర్ బ్రదర్స్ అవార్డు అందుకున్నారు. ఒగ్గు డోలు కళా రంగంలో ప్రతిభ కనపరిచినందుకు గోవా ఇంటర్నేషనల్ 2023 అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న శ్రీనివాస్ శ్రీధర్ లను బంధుమిత్రులు, గ్రామస్తులు,అభినందిస్తున్నారు.

# అంగన్‌వాడి ఉద్యోగుల ధర్నాను

# విజయవంతం చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి రమణ




సిరిసిల్ల టౌన్, మార్చి 1 (మనం న్యూస్)ః సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 3వ తేదీన అంగన్ వాడీ ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వ టీచర్లతో సమానంగా వేతనాలు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, గ్రాట్యుటీ, ఇన్సూరెన్స్ సౌకర్యం, హెల్త్ కార్డులు అందించి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మార్చి ఒకట వ తేదీ నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు ఇందులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా సిరిసిల్ల , వేములవాడ ప్రాజెక్టుల పరిధిలోని 24 సెక్టార్ లలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు, ఆయాలు, మినీ టీచర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ సామల కవిత, సిఐటియు నాయకులు సందుపట్ల పోచమల్లు , గడ్డం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనిల్ గౌడ్ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, మార్చి 1 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం మన్నెంపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఇనుకొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్ తో పలువురు ముఖ్య నాయకులు పొన్నం అనిల్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు. యువనేతగా గ్రామానికి, పార్టీకి మరిన్ని సేవలు అందించాలని, మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

**ః పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీః**

తన పుట్టిన రోజు సందర్భంగా గ్రామంలోని పారిశుధ్య కార్మికులకు ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు తన పుట్టినరోజు సందర్భంగా సాయం చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.

**ః అంగన్వాడీ కేంద్రంలో వేడుకలు ః**

మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ జన్మదినం వేడుకలను మన్నెంపల్లి అంగన్వాడీ కేంద్రంలో యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేసి, అరటిపండ్లు, కోడిగుడ్లు అందించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షులు సయిల్ల కొమురయ్య, మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్, నాయకులు గుర్రం జగదీష్, బూడిద కిషోర్, దరిపెల్లి వేణుకుమార్, సుదగోని సదయ్య, బీనపల్లి సంపత్, గికురు రమేష్, గొల్ల సాయి, అసోద సాయి, గట్టుగారి నాగేంద్ర, బీనపల్లి రాజు, బీనపల్లి రాకేష్, తునికి రాకేష్, బీనపల్లి అజయ్, గోల్లే గణేష్, పారునంది అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి పాదయాత్రను

## విజయవంతం చేయాలి



ఇల్లంతకుంట, మార్చి 1 (మనం న్యూస్)ః ఈ నెల 3వ తేదీన మానకొండూర్ నియోజకవర్గంలో ప్రవేశించనున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హత్ సే హత్ జోడో పాదయాత్ర ను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలం కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపిల అవినీతి, అరాచకాలను ప్రజలకు వివరిస్తూ, పూర్తి సంక్షేమయుత పాలన కాంగ్రెస్ వల్లనే సాధ్యమవుతుందని చాటిచెప్పేందుకు రేవంత్‌రెడ్డి పాదయాత్ర కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలతో పాటు యువత, విద్యార్థుల సంక్షేమం, వారి అభివృద్ధి జరిగేది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. యావత్ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ నిర్వహిస్తోన్న ఈ పాదయాత్రలో రైతులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్షకులు, మేధావులు, కవులు, కళాకారులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిట్టి ఆనందరెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు పసుల వెంకటి, పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం, మైనార్టీ అధ్యక్షులు జమాల్, గూడ నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బెంచీలను ధ్వంసం చేసిన ఆకతాయిలు



గోదావరిఖని,మార్చి 1 (మనం న్యూస్): గోదావరిఖనిలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో విశ్రాంతి కోసం ఎర్పాటు చేసిన సిమెంట్ బెంచిలను కొంతమంది ఆకతాయిలు మంగళవారం రాత్రి ద్వంసం చేశారు.గ్రౌండ్ కు వచ్చే వాకర్స్,క్రీడాకారుల విశ్రాంతి కోసం కొంతమంది గ్రౌండ్ సభ్యులు,లైన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం వారు సిమెంట్ బెంచిలను తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.. అలాంటి సిమెంట్ బెంచీలను ఆకతాయిలు ద్వంసం చేయడాన్ని గ్రౌండ్‌కు వచ్చే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టేడియంలో ఎలాంటి నిఘా లేకపోవడం ద్వారా కొంత మంది ఆకతాయిలు గ్రౌండ్ లో మద్యం,గంజాయి తాగి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.సింగరేణి యాజమాన్యం స్టేడియంలో సెక్యూరిటీ గార్డ్ లేదా సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

## ఎస్ ఆర్ ఆర్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణను అభినందించిన నవీన్ మిట్టల్



కరీంనగర్ టౌన్,మార్చి01(మనంన్యూస్)స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాల, కరీంనగర్ ప్రిన్సిపాల్ కె. రామకష్ణ ఇటీవల జాతీయ స్థాయి భారత్ భాషా భూషణ్ అవార్డు ను స్వీకరించడం పట్ల కళాశాల విద్యా కమీషనర్ నవీన్ మిట్టల్ బుధవారం అభినందిచారు. ఇటు కళాశాల లో స్వయం ప్రతిపత్తి, న్యాక్ ఉన్నత శ్రేణి గ్రేడ్ ను, అటు సాహిత్య రంగంలోనూ రామకృష్ణ ప్రగతి పథంలో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ పదోన్నతి పొందిన సీనియర్ ఐ. ఏ. ఎస్. అధికారి నవీన్ మిట్టల్ ను పుష్ప గుచ్చం తో సత్కరించారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించాలి



కుమ్రంభీం అసిఫాబాద్, మార్చి01( మనంన్యూస్)వాంకిడి మండలం లోని బంబరా ఆశ్రమ ఉన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు.విద్యారంగ సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా వాంకిడి మండలం లోని బంబరా ఆశ్రమ ఉన్నత పాఠశాల ని సందర్శించి విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ మరియు యాత్ర కన్వీనర్ గడ్డల ప్రణయ్ లువిద్యార్థులతో మాట్లాడుతూ సమస్యలన్నీ నివేదిక రూపంలో తయారుచేసి ప్రభుత్వానికి అందజేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని అన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధతో చదివి ఉన్నత శికరాలకి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర కో కన్వీనర్ సిరికొండ సాయి కృష్ణ , యాత్ర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అడే సాగర్ , తదితరులు ఉన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి

# కళ్యాణ మహోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే కల్వకుంట్లదంపతులు



మల్లాపూర్ మార్చ్ 01 ( మనం న్యూస్) మండలంలోని రాఘవపేట గ్రామంలో బుధవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు పాల్గొన్నారు .స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని గత ఎనిమిది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రజలుకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తుందన్నారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈసారి కూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని ప్రజలందరూ మంచి ఆరోగ్యం తో బాగుండాలని మనసారా ఆ భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు.

## విధుల్లో చేరిన మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్



మెట్‌పల్లి, మార్చి 1 (మనం న్యూస్): మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్‌గా జగదీశ్వర్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేసిన కమిషనర్ సమ్మయ్య గత ఆరు నెలల క్రితం బదిలీపై వెళ్లగా అప్పటినుండి ఇంచార్జ్ కమిషనర్‌గా డిఇ బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు ఆరు నెలల అనంతరం పూర్తిస్థాయి అధికారిని ప్రభుత్వం నియమించడంతో జగదీశ్వర్‌గౌడ్ పూర్తి బాధ్యతలు చేపట్టారు.

## భూపాలపట్నంలో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి, మార్చి 1 (మనం న్యూస్): చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి చిలుక రవీందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, జాతుల చట్టాలు, పౌర హక్కుల పరిరక్షణ, చట్టంపై వివిధ వర్గాల్లో అవగాహన కల్పించడానికే పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం వల్ల ప్రతి ఒక్కరు కలిసి మెలిసి ఉండడంతో పాటు మంచి సమాజాన్ని నెలకొల్పడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు మాచర్ల సౌజన్య, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి, ఎంపిడివో స్వరూప, తహసిల్దార్ రజిత, ఆర్ ఐ, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆర్ ఐ అరుణ్ , పంచాయతీ కార్యదర్శి రాజ మల్లయ్య, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, దళిత సంఘ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

గోదావరిఖని, మార్చి 1 (మనం న్యూస్): రామగుండం ట్రాఫిక్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై బుధవారం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 27న కాల్వ తిరుపతి యాదవ్ అనే వ్యక్తి నంబర్ ప్లేట్ లేని వాహనంతో వచ్చి రాంగ్ పార్కింగ్ చేయగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఏఎస్ఐ వేంకటేశ్వర బాబు ఆ వాహనాన్ని టోయింగ్ వెహికిల్ లో ఎక్కించారు. దీంతో తిరుపతి యాదవ్, మైనరైన అతని కుమారుడు ఎఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి, విధులకు ఆటంకం కలిగించారు. తిరుపతి యాదవ్, అతని కుమారునిపై ఏఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని వన్ టౌన్ సిఐ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళా సాధికారతపై అవగాహన సదస్సు



ఇల్లంతకుంట, మార్చి 1 (మనం న్యూస్): ఇల్లంతకుంట మండలం దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ స్త్రీలు, బాలికలు ఎదుర్కొంటున్న హింస, వేధింపులు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సేవల గురించి వివరించారు. గృహహింస, లైంగిక వేధింపులు, స్త్రీలు, బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, యాసిడ్ దాడులు, వృద్ధుల పట్ల నిరాదరణ వంటి అంశాలను గురించి చర్చిస్తూ మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్లు పిల్లల హెల్ప్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181, వయోవృద్ధుల హెల్ప్ లైన్ 14567, దివ్యాంగుల హెల్ప్ లైన్ 155326, గురించి అవగాహన కల్పించారు. సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ రోజా మాట్లాడుతూ సఖి కేంద్రం అందిస్తున్న వైద్య, న్యాయ, కౌన్సిలింగ్, పోలీస్, తాత్కాలిక నివాసం వంటి ఐదు రకాల సేవలు, లింగ వివక్షత, సేఫ్ టచ్, అన్‌సేఫ్ టచ్ గురించి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు. మహిళలు, బాలికలు ఏదైనా హింసకు గురైతే ధైర్యంగా టోల్ ఫ్రీ ద్వారా సంప్రదిస్తే వారి సమస్యను గురించి గోప్యంగా ఉంచుతూ, వారికి కావలసిన సహాయాన్ని వెంటనే ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం కౌన్సిలర్ కళావతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం



కొత్తపల్లి, మార్చి 1( మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం శాంతినగర్‌లో శక్తి కేంద్రం ఇంచార్జి మేరుగు పరుశురాం ఆధ్వర్యంలో బుధవారం బిజెపి స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజలకు మరింత చేరువై బిజెపిని పటిష్టం చేసి తెలంగాణలో అధికారాన్ని చేపట్టే విధంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఇందులో భాగంగానే కార్నర్ మీటింగులు కొనసాగుతున్నాయని తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు జాడి బాలరెడ్డిమాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ అరాచకాలను ఎండగడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షులు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేముల అనిల్ కుమార్, శివకుమార్, జిట్టవేని రేణు ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు శీనునాయక్, యువ మోర్చా అధ్యక్షులు బోల్లవేని ప్రశాంత్, బూత్ అధ్యక్షులు లెక్కల రామచందర్, బండారి శ్రావణ్, గుగులోత్ దశమిబాయి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి సుబ్బారాయుడు



చొప్పదండి, మార్చి 1 (మనం న్యూస్): కరీంనగర్ పోలీసు కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు బుధవారం చొప్పదండి పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ కౌంటర్, రిజిస్టర్, పలు పిటిషన్లను పరిశీలించారు. పిటిషన్లను జిడి ఎంట్రీ చేయాలని, ఫిర్యాదు తీసుకున్నట్లుగా రశీదు ఇచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన సిపి, మొక్కలను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎసిపి టి.కరుణాకర్ రావు, చొప్పదండి సిఐ జి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘ భవనానికి భూమి పూజ



మెట్‌పల్లి మార్చి 1 ( మనం న్యూస్): పట్టణంలోని విశాల పరపతి సహకార సంఘ నూతన భవన నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అన్ని సహకార సంఘాలకు నూతన భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు సహకార బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తోన్నట్లు తెలిపారు. మూడు కోట్ల రూపాయలకు పైగా నిధులతో గోదాముల నిర్మాణం జరిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కల్వకుంట్ల సంజయ్, సింగిల్ విండో చైర్మన్ తీగల లింగారెడ్డి, వైస్ చైర్మన్ సురుకంటి సంజీవ్ రెడ్డి, ఎంపీపీ మారుసారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్ర శేఖర్ రావు, డైరెక్టర్ గోరువంతుల మారుతి,చల్లపల్లి హనుమాన్ గౌడ్, జరుపుల రాయల్ నాయక్, గాజా రాజిరెడ్డి, బాల్క సరోజ, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాములు ప్రమీల, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు, ఆరవ తేదీల్లో నైతిక విద్య, పర్యావరణ పరీక్షలు

### : జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్



కొమరం భీం ఆసిఫాబాద్, మార్చి 1 (మనం న్యూస్): జిల్లాలోని ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 4, 6వ తేదీల్లో నైతిక విద్య, పర్యావరణ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలు కలిపి మొత్తం 47 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు మొత్తం 5వేల135 మందికి గాను 4వేల369 మంది జనరల్, 766 మంది ఒకేషనల్ విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. 60 మార్కులకు పరీక్ష, 40 మార్కులు ప్రాజెక్టులకు కేటాయించ నున్నట్లు తెలిపారు. కళాశాలల ప్రిన్సిపాళ్లు అవార్డు లిస్టులను, ప్రశ్నాపత్రాలను, హాల్ టికెట్లను సకాలంలో డౌన్ లోడ్ చేసుకొని విద్యార్థులకు అన్ని రకాల సూచనలు చేస్తూ తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

### రెవిన్యూ అధికారుల తప్పిదంతో..

# నష్టపోతున్న భూ యజమానులు



మెట్‌పల్లి మార్చి 1 (మనం న్యూస్)ః రెవెన్యూ అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల అనేక మంది భూ యజమానుల పరిస్థితి అయోమయంగా తయారవుతోంది. ధరణి పోర్టల్‌లో నమోదు చేసిన తప్పుడు వివరాల పుణ్యమా అని అనేక మంది రైతులు, భూ యజమానులు లబోదిబోమంటున్నారు. రికార్డుల నమోదు చేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న సిబ్బంది, అంతే అలసత్వంగా ప్రవర్తిస్తో న్న అధికారుల కారణంగా దశాబ్దాల కాలంగా తమ పేరిట ఉన్న భూములు కాస్తా ఇతరుల ఖాతాలో పడుతున్నాయి. దీంతో అసలైన భూ యజమానులు లబోది బోమంటూ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇలాంటి సంఘటన ఒకటి పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తను 370 సర్వే నెంబర్లో ఓ ఇద్దరి దగ్గర ఆరు ఆరు గుంటల చొప్పున 12 గుంటల భూమి కొనుగోలు చేసి పట్టా చేయించుకొని 2004-2005 సంవత్సరములో రెవిన్యూ రికార్డులో పేరు నమోదు చేసుకున్నాడు. అనంతరం మూడు గుంటల చొప్పున ఆరు గుంటల భూమిని ఇద్దరు వ్యక్తులకు విక్రయించాడు. మిగిలిన ఆరు గుంటల నుండి రైల్వే శాఖ మూడు గుంటల భూమిని కొనుగోలు చేసి దానికి సంబంధించిన డబ్బులను అందించింది. మిగిలిన మూడు గుంటల భూమితో 2016-17 వరకు రెవెన్యూ రికార్డు, పహానిల్లో అతని పేరే కొనసాగింది. అనంతరం 2018లో అందులో నుండి 125 గజాల స్థలాన్ని పట్టణానికి చెందిన ఓ దళిత మహిళకు విక్రయించి, రిజిస్ట్రేషన్ చేసేందుకు వెళ్తే అక్కడున్న రికార్డుల ప్రకారం అది సాధ్యం కావడం లేదు. 2017 సంవత్సరంలో ప్రభుత్వం చేపట్టిన ధరణి ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆయన మూడు గుంటల భూమిని ప్రభుత్వ ఇరిగేషన్ భూమిగా అధికారులు రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదు చేశారు. ఈ భూమి విషయమై భూమి కొన్నవారు, అమ్మినవారు పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, ఏ అధికారి పట్టించుకోలేదు. దీంతో గత ఆరు నెలల క్రితం సమాచార హక్కు చట్టం ద్వారా 370 సర్వేనెంబర్ లోని భూమికి చెందిన రికార్డులు పహాని నకల్, కాసరా పహాని, సేతు వార్ పహానిలు 1960 నుండి 2022 వరకు కావాలని మెట్ పల్లి కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని పొందారు. ఆ పహానిల్లో 1960 నుండి 2016-17 వరకు ఎలాంటి ఇరిగేషన్ కు చెందిన భూమి లేదు, కానీ రెవెన్యూ రికార్డుల్లో 2016-17 సంవత్సరం తర్వాత నుండి పహాని రికార్డుల్లో ఇరిగేషన్ భూమిగా నమోదైంది. తన భూమి సర్వే చేసి తనకు న్యాయం చేసి ఆన్‌లైన్ రికార్డుల్లో తన పేరిట నమోదు చేయాలని బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ భూమి విషయాలను బాధితుడు మనం దిన పత్రిక దృష్టికి తీసుకురాగా మనం దినపత్రిక పట్టణంలోని తహల్దార్ సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లి వివరణ కోరగా ఎస్సారెస్పీ అధికారులతో సంప్రదించి, 370 సర్వే నెంబర్ భూమి ప్రభుత్వ భూమిగా ఎస్సారెస్పీ రికార్డుల్లో లేనట్లయితే బాధితునికి న్యాయం చేస్తామని తెలిపారు. ఇదే విషయమై సబ్ రిజిస్టర్ అధికారులను సంప్రదించగా రికార్డులను పరిశీలించిన అధికారులు 370 సర్వే నెంబర్ లో మూడు గుంటల భూమి మాత్రమే రైల్వే ఆధీనంలో ఉన్నట్టు రికార్డులు చూపుతున్నాయని తెలిపారు. ఎస్సారెస్పీ ఇరిగేషన్ ఇఇ ఎన్.వెంకటేశ్వర్లును సంప్రదించగా సమాచార హక్కు చట్టం ద్వారా బాధితులు పొందిన 370 సర్వే నెంబర్ సంవత్సరం 1960-2016-17 వరకు ఉన్న పహానిలను పరిశీలించి ఏదైనా ఉంటే రెవెన్యూ రికార్డుల్లో మాత్రమే ఉంటుందని ఈ సమాచారం ద్వారా తెచ్చిన పహానిలను పరిశీలించినందున బాధితులు తమ కార్యాలయంలో భూ వివరాలు తెలుపుతూ దరఖాస్తు చేసుకుంటే రెవెన్యూ, ఎస్సారెస్పీ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేయించి న్యాయం చేస్తామన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగుల ధర్నా



ధర్మపురి, మార్చి 01 మనం న్యూస్ ః యూనియన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల సమ్మెలో భాగంగా మొదటి రోజు ధర్మపురి ఐసిడిఎస్ ప్రాజెక్టు ముందు అంగన్వాడి ఉద్యోగుల ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా యూని యన్ రాష్ట్ర కోశాధికారి కే.సునీత,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.జ్యోతి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయా లని, పిఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రా ట్యూటీ సౌకర్యం కల్పించాలని,పెండింగ్ టిఏడిఏలు చెల్లించాలని ఆరోగ్య లక్ష్మీ,మెనూ చార్జీలు పెంచాలని,ఉద్యోగ భద్రత కల్పించా లని, ఎన్‌హెచ్‌టిఎస్ ఆన్‌లైన్ యాప్‌ను రద్దు చేయాలని,తదితర ప్రధానమైన డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతుందని రాష్ట్ర ప్రభు త్వం ఇప్పటికైనా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. సిడిపిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్య క్షురాలు జె.మాధవి,రాజ్యలక్ష్మీ,జక్కుల శ్రీదేవి,శంకరమ్మ, కళావతి, భూలక్ష్మీ,సుమలత,శ్రీదేవి,అంగన్వాడి టీచర్లు,ఆయాలు,మినీ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. జె.మాధవి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



ధర్మపురి,మార్చి 01 మనం న్యూస్ ః మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం బుధవారం రోజున ఏర్పాటు చేశారు. తొలుత ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో గత నెలలో బడ్జెట్ అంచనా ప్రతిపాదనలు పలు అంశాలపై చర్చ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణం మున్సిపల్ చైర్‌పర్సన్,సంఘ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కినపల్లి సునీల్,మార్కెట్ కమిటీ సభ్యులు రాజమల్లయ్య, మల్లేశం,వెంకటి శ్రీనివాస్,శ్రీనివాస్,సత్తయ్య, వ్యవ సాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



ముత్తారం,మార్చి 01 మనం న్యూస్ ః అంగన్వాడీ ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల సమ్మెలో భాగంగా బుధవారం ముత్తారం మండల కేంద్రంలో బస్టాండ్ నుండి తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేసి,తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులకు గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కారంచాలని, పర్మినెంట్,కనీస వేతనం,పెన్షన్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత లాంటి విషయాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్ అయ్యే ఉద్యోగులకు గ్రాట్యూంటీ,పెన్షన్ సౌకర్యాన్ని తెలంగాణలో కూడా అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత ఎనిమిది సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్లకు టిఏడిఏలు పెండింగ్లో ఉన్నాయని,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆరోగ్య లక్ష్మీ మెనూ చార్జీలను,గ్యాస్ బిల్లులు ఇప్పటివరకు కూడా పెంచలేదని అన్నారు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు తమ వేతనం నుండే ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. అన్‌లైన్ యాప్‌ల వల్ల పనిభారం పెరిగిందని వాటిని రద్దు చేయాలని అన్నారు. అనేకసార్లు ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యల్ని పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాల పోస్టులు నింపకపోవడం తో అంగన్వాడీ సెంటర్ల పని కుంటుపడుతుందని వాటిని తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల మండల అధ్యక్షురాలు కే.శోభ,మండల నాయకులు బి.రమ,పి.విజయలక్ష్మీ, బి.సత్యవి,బి.కొండమ్మ, ఎం.రజిత,ధర్మలతతో పాటు మండలంలోని అంగన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఏఎస్ నరహరి జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్,మార్చి 01 మనం న్యూస్ ః పద్మశాలి ముద్దుబిడ్డ పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్ వాసి,స్నేహశీలి,మృదుస్వభావి,కార్యదీక్ష పరులు,ప్రజాసేవ పరమావధిగా భావించే జనహృదయనేత,ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధ్యప్రదేశ్ పరిపాలన మున్సిపల్ కమిషనర్ అండ్ సెక్రటరీలో విధులు నిర్వహిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పద్మశాలి యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మేర్గు యాదగిరి ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి కష్టపడి చదువుకొని అంచలంచెలుగా ఎదిగి ఐఏఎస్‌గా పదోన్నతి పొంది ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమందికి కృత్రిమ అవయవాలు,అందిస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న ఐఏఎస్ నరహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఇంకా అనేక ఉన్నత స్థాయిలో ఉండి నిరుపేదలకు సేవలు అందించాలని కోరుకుంటు న్నాము. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు బొద్దుల సాయినాథ్,దూడం లింగమూర్తి,ప్రవీణ్,రామ్మూర్తి,నాయకులు రామ స్వామి, వెంకటరమణ,తిరుమల్ దాస్,తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్ర సంఘం ఎన్నికలు



కాల్వశ్రీరాంపూర్,మార్చి 01 మనం న్యూస్ ః బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా గోపాలమిత్ర సంఘం ఎన్నిక అందరి మిత్రుల ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులుగా పెద్ది సమ్మయ్య,ప్రధాన కార్య దర్శి మూడెత్తుల సదయ్య, ఉపాధ్యక్షులుగా పంజాల సురేష్,గోపతి ప్రవీణ్,కుంట ప్రవీణ్,కుంట కుమార్,సహాయ కార్యదర్శిగా నక్కల శ్రీనివాస్,బూడిద నరేష్,కోశాధికారిగా కలవల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## వైకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను స్పోర్ట్స్ టీ షర్ట్స్ పంపిణీ



సుల్తానాబాద్, మార్చి 01 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు వైకే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కండెం సురేష్ ఆదేశాల మేరకు 17 మంది క్రీడాకారులకు వైకే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ చేతుల మీదుగా స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వైకే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులు అడిగిన వెంటనే టీ షర్ట్స్ అందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న కండెం సురేష్‌కి క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకే ఫౌండేషన్ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధిగ్రస్థులకు వ్యాధికి సంబంధించిన కిట్టులు పంపిణీ



సుల్తానాబాద్,మార్చి 01 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లెలో బోదకాలు వ్యాధ్రిగస్థులకు బకెట్,మగ్గులు,వ్యాధికి సంబంధించిన కిట్టులు అందజేసిన సర్పంచ్ మొలుగూరి వెంకటలక్ష్మీ అంజయ్యగౌడ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేదల ఆరోగ్య పట్ల అనేక వ్యాధిగ్రస్థులను అక్కున చేర్చుకున్న వ్యక్తి అని,అలాగే బోదకాలు వ్యాధిగ్రస్థులకు దృష్టిలో ఉంచుకొని వారిని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి మందులు,అనేక వస్తువులు ఇవ్వడం జరిగిందనీ,పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నిత్యం ప్రజల ఆరోగ్యం పట్ల,ప్రజల అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపుతూ నారాయణ రావుపల్లిలో బోధకాల వ్యాధిగ్రస్థులను దృష్టిలో ఉంచుకొని మాకు పంపివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి సింగిల్ విండో డైరెక్టర్ చిగిరి సుజాత,ఏఎన్ఎం స్వరూప రాణి, జమున రాణి,ఆశా కార్యకర్తలు రమణ,స్వరూప ,కళావతి,గ్రామ కార్యదర్శి వేముల సురేష్,సాయినాథ్, మల్లారెడ్డి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెప్టెన్ లక్ష్మీకాంతారావును కలిసిన మార్కెట్ వైస్ చైర్‌పర్సన్



చిగురుమామిడి, మార్చి 01,మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీ నాయకులు , మాజీ రాజ్యసభసభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావును హన్మకొండలోని వారి నివాసంలో బుధవారం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత కృష్ణామాచార్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఉద్యమకారుడు పిడిశెట్టి రాజుకు ఘన సన్మానం

చిగురుమామిడి, మార్చి 01,మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కెసీఆర్ జన్మదినవేడుకను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు పిడిశెట్టిరాజు గత ఫిబ్రవరి 10వ తేది నుండి 17 వరకు కలియుగప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం వరకు సైకిల్ యాత్ర చేపట్టిన సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి పిడిశెట్టి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో కష్టాలకు ఓర్చి అనేక ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ స్పూర్తిని కొనియాడారని అన్నారు. గత ఎనిమిదేళ్లుగా కెసీఆర్ పుట్టిన రోజున వేములవాడ,కొండగట్టు నుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర, సైకిల్‌యాత్ర చేసి దేవుని లడ్డు ప్రసాదం కెసీఆర్ కు ఇవ్వడం జరిగిందని పిడిశెట్టి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భేతి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు అనుమండ్ల సత్యనారాయణ , నవాబుపేట గ్రామ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు పెనుగుల తిరుపతి, పిల్లి వేణుగోపాల్, మైనార్టీ నాయకులు మహ్మద్ సిరాజ్, అడ్వకేట్ బెజ్జంకి రాంబాబు, అందె పరశురాములు,



బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెసరి రాజేశం, శరవంధరెడ్డి, రాజిరెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి



చొప్పదండి, మార్చి 1 (మనం న్యూస్): చొప్పదండి మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి చిలుక రవీందర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వరహిత రాష్ట్రంగా తెలంగాణను రూపొందించేందుకు కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తోన్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, కార్యదర్శి నాగరాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బీసావేణి రాజశేఖర్ , బిఆర్ఎస్ నాయకులు నందు, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, స్థానికులు పాల్గొన్నారు.

## పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

### : బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు



కరీంనగర్, మార్చి 1 (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యావసర వస్తువులతో పాటు గ్యాస్ ధరలను పెంచుతూ పేద ప్రజల నడ్డి విరుస్తుందని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి.రామకృష్ణారావు ఆరోపించారు. కరీంనగర్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 500 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ఎనిమిదేళ్ళ మోడీ ప్రభుత్వంలో 1180 రూపాయలకు పెరిగిందన్నారు. గతంలో పలు మార్లు డీజిల్, పెట్రోల్, గ్యాస్ తో పాటు నిత్యావసర వస్తువుల ధరలను పెంచడంతో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి బిజెపికి తగిన గుణ పాఠం చెప్పేలా ప్రజలను చైత్యవంతులను చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మోడీ మన్ కి బాత్ అంటే నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరచి గోస పెట్టడమేనా? ప్రజల గోస బిజెపి భరోసా యాత్ర అంటే ప్రభుత్వ ఆస్తులను అంబానీ, ఆదానిలకు అమ్మడమేనా..? ఇదేనా మీరిచ్చే భరోసా? అని రామకృష్ణారావు ప్రశ్నించారు.

## ప్రీతి మృతికి కారకున్ని కఠినంగా శిక్షించాలి

### బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి



ఇల్లందకుంట, మార్చి 1 (మనం న్యూస్): మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ఇల్లందకుంట బిజెపి మండల ప్రధానకార్యదర్శి బైరెడ్డి రమణా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రీతి నాయక్‌కు బిఆర్ఎస్ ప్రభుత్వం మద్దతుగా ఉండి న్యాయం చేయాల్సింది పోయి, ఆమె మరణానికి కారణమైన సైఫ్‌ను కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఆడబిడ్డ ప్రీతి మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మండిపడ్డారు. గిరిజన తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తన బిడ్డ భవిష్యత్తు బాగుండాలని డాక్టర్ ని చేసి సమాజానికి అందించాలని కోరుకుంటే, సైఫ్ కారణంగా మృతి చెందిందన్నారు. గతంలో కూడా ఇలాగే తెలంగాణ ఆడబిడ్డల పట్ల హత్యలు, అత్యాచారాలు జరుగుతుంటే తెలంగాణలో ఆడబిడ్డలను ఇబ్బంది పెడితే గుడ్లు పీకేస్తాం, చంపేస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమైయ్యారని దుయ్యబట్టారు. ప్రీతి హాస్పిటల్ లో చేరి ఐదు రోజులు క్షణం క్షణం నరకం అనుభవించి చివరకు మరణించిన తర్వాత కూడా ఈ చేతకాని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రీతి నాయక్ విషయంలో జరిగిన సంఘటనలు దాచిపెట్టి హంతకుడిని కాపాడుతుందని ఆరోపించారు.

## విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

### : నాస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు

### - కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ



గంభీరావుపేట, మార్చి 1 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం విద్యా, వైద్య రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన సమాజం నెలకొల్పే లక్ష్యంగా పని చేస్తున్నట్లు నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కోటి 20 లక్షలతో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ తో రాష్ట్రంలోని ప్రజలకు కొంతమేర ఇబ్బంది కలిగిందని తదనంతరం హైదరాబాద్‌లో కార్పొరేట్ స్థాయిలో రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని వసతులతో అధునీకరించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, ఆరోగ్యం పై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఆ దిశగా ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు వివరించారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాటుచేసి ఉచితంగా ప్రజలకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నాలుగు దిక్కుల కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులను నెలకొల్పుతున్నట్లు వెల్లడించారు. ఒక వ్యక్తి దేశంలో ఎక్కడికి వెళ్లినా హెల్త్ ప్రొఫైల్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు మొదట సిరిసిల్ల నియోజకవర్గంలో హెల్త్ ప్రొఫైల్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్, ఎంపిపి వంగ కరుణ, జడ్పిటిసి సభ్యులు కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ నారాయణరావు, కోళ్ళ మద్ది, నర్మాల సర్పంచ్‌లు కేశవరావు, ఎడబోయిన రాజు, వైస్ ఎంపిపి దోసల లత, ఎంపిటిసి సభ్యులు రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యురాలు రజిత, పంచాయతీరాజ్ ఏఈ సాయి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, నాయకులు వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, జంగంపల్లి శేఖర్ గౌడ్, రాజు, రాజేందర్, గోగు లింగం యాదవ్, చెవుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న రేవంత్ రెడ్డి



ఇల్లందకుంట, మార్చి1 (మనం న్యూస్)ః అపర భద్రాద్రిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ఇవో కందుల సుధాకర్, ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధర్ ఆచార్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు స్వామివారి ఆశీర్వచనం చేసి, శాలువాతో సత్కరించి స్వామివారి ప్రతిమను అందజేశారు. అనంతరం సిరిసేడు బూజునూరు రాచపల్లి గ్రామాల మీదుగా పాదయాత్ర నిర్వహించిన రేవంత్ రెడ్డి శంభునిపల్లి లోని ఇసుక క్వారీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బల్మూరు వెంకట్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నాయిని రాజేందర్ రెడ్డి, కరీంనగర్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, ఇల్లందకుంట నాయకులు ఇంగిలే రామారావు, కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, కోడం శ్రీనివాస్, సాయి, పెద్ది శివ, సలీం, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో శాసనసభ్యులు సతీష్‌కుమార్ పర్యటన

చిగురుమామిడి-మార్చి01 ,మనం న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్ నేడు పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు బొమ్మనపల్లి గ్రామంలో ఊరగుట్టపై ఉన్న శివాలయం తో పాటు ఆంజనేయస్వామివారిని దర్శించుకొని 10:30 గంటలకు చిన్న ముల్కనూరు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించి అనంతరం సీతారాంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన అధనపు గదిని ప్రారంభించి,మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపీ డీఓ కార్యాలయంలో నిర్వహించే సర్వసభ్యసమావేశంలో పాల్గొను న్నట్లు సతీష్‌బాబు వ్యక్తిగత సహాయకులు తెలిపారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన రేవంత్ రెడ్డి



జమ్మికుంటరూరల్, మార్చి01(మనం న్యూస్): జమ్మికుంట మండలం లోని బిజిగిరి షరీఫ్ గ్రామంలో గల బిజిగిరి షరీఫ్ దర్గాలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బుధవారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదేవిధంగా మండలంలోని వావిలాల గ్రామంలో గల ఖాదీ గ్రాము ఉద్యోగ ప్రతిష్ట ను సందర్శించారు. సూపర్వైజర్ తో మాట్లాడుతూ ఖాదీలో తయారవుతున్న వస్త్రాల గూర్చి క్రయవిక్రయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాలో కెసిఆర్ కుటుంబ భాగస్వామ్యం

**బినామీ పేర్లతో ఇసుక మాఫియా నడిపిస్తున్నారు**

**అక్రమ వ్యాపారం సాగుతున్నా..**

**అధికారులు అడ్డుకోవడం లేదు**

**పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి**



జమ్మికుంట, మార్చి 1 (మనం న్యూస్)ఃరాష్ట్రంలో విశృంఖలంగా కొనసాగుతోన్న ఇసుక మాఫియాలో సిఎం కెసిఆర్ కుటుంబ భాగస్వామ్యం ఉందని, ఈ నేపథ్యంలోనే నిత్యం కోట్ల రూపాయల ఇసుక నిబంధనలకు విరు ద్ధంగా తరలిపోతున్నా, అధికారులు నోరు మెదపడం లేదని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆరోపించారు. కెసిఆర్ కుటుంబం బినామీ పేర్లతో ఇసుక మాఫియాను కొనసాగిస్తోందన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల ఇసుక క్వారీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ ఇసుక తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమ గ్రానైట్, ఇసుక మైనింగ్ వ్యాపారం కెసిఆర్ కుటుంబానికి ఆదాయ వనరుగా మారిందన్నారు. కెసిఆర్ కుటుంబానికి చెందిన జోగినపల్లి సంతోష్, జోగినపల్లి రవీందర్ రావులు ఇసుక మాఫియాను ఏర్పాటు చేసి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే స్థానిక శాసన సభ్యుడు, పార్లమెంట్ సభ్యుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒకే పర్మిషన్, ఒకే నంబర్ మీద నాలుగు లారీల ద్వారా ఇసుకను తరలిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీచూడనట్లు



వ్యవహరిస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జెసిబిలతో ఇసుకను తోడుతుంటే, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారం గురించి వివరణ కోరుదామంటే ఒక్క అధికారి కూడా అందుబాటులో లేరని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక వ్యవహారంపై ఫిర్యాదులు చేసిన వారిని ఇబ్బందులకు గురి చేసి దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. మానేర్ వాగులో ఈ రకంగా ఇసుక తీస్తే రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదముందన్నారు. ఇసుక దోపిడీపై న్యాయస్థానాన్ని ఆశ్రయించి, అక్రమ క్వారీలను మూసివేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి పాదయాత్ర కొత్త కాదని, తమ పాదయాత్ర వల్ల కెసిఆర్ కుర్చీ కదులుతుందని భయపడి, కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ఎస్ దాడులు చేస్తుందన్నారు. అలాంటి దాడులకు భయపడకుండా, ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు వావిలాల గ్రామంలోని ఖాదీ బండారు ను సందర్శించి అక్కడి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఆ తరువాత మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో సయ్యద్ ఇంకు షావలి కి చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ బల్మూరి వెంకట్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో.. జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్

తిమ్మాపూర్, మార్చి 1 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు మూడు రోజుల పాటు జాతీయ స్థాయి టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్- శోధ-2క23 కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదటి రోజున ఈవెంట్స్‌తో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా క్యాడ్ బిల్డ్, ప్రాజెక్టు ఎక్స్‌పో, ఇన్నోవేటివ్ ఐడియాస్ ప్రజెంటేషన్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్ మొదలగు సాంకేతిక ఈవెంట్స్ తో పాటు డ్యాన్సు లు, పాటలు, గల్లీ క్రికెట్, రంగోలి, మెహందీ, మిస్టర్ అండ్ మిస్స్ శోధ, మొదలగు టెక్నికల్ ఈవెంట్లు ప్రదర్శించనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. వెంకటేశ్వర్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ బి.రవీందర్, కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ సి.హెచ్. శశికాంత్, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, అన్ని డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాప కులు, విద్యార్థిని, విద్యా ర్థులు, తదితరులు పాల్గొన్నారు.

**ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీః**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో నూతనంగా కళాశాలలో చేరిన బిఫార్మసీ విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని, జీవితంలో అభివృద్ధి



దిశగా సాగుతూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. అకడమిక్స్‌లో చురుకుదనంతో పాటు ఫార్మసీ రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల పట్ల అవగాహన కలిగి ఉండాలని, పట్టుదల, చిత్తశుద్ధితో విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మేధస్సు కూడా చురుకుదనంగా ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నూత నంగా తయారవుతున్న డ్రగ్స్, ఫార్మసీ రంగానికి సంబం ధించిన టెక్నాలజీలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొం దించుకో వాలన్నారు. పేషెంట్ లకు ఇవ్వాల్సిన మందులు, వాటి వల్ల వచ్చే దుష్ఫలి తాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ అప్పారావు, మీడియా ఇన్చార్జి గొంటి రమేష్, విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.